ప్రజాశక్తి
శుక్రవారం 18 జులై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పి4 కార్యక్రమంపై వర్క్‌షాపు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన పి-4 కార్యక్రమం ఒక స్వచ్ఛంద కార్యక్రమం అని, ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సైతం భాగస్వామ్యం కావచ్చుని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఇన్‌ఛార్జి ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో పి-4 కార్యక్రమంపై శిక్షణ, వర్క్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో పి- 4 కార్యక్రమం యొక్క ఆవశ్యకతను, విశిష్టతను గురించి తదనుగుణంగా నిర్వహించాలన్నారు. ఆత్మకూరు డివిజనల్ అధికారి పావని, ఇంచార్జి ముఖ్య ప్రణాళిక అధికారి లక్ష్మీ నరసింహులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కరేడు' ఉద్యమం ఉధృతం..!

రైతులకు మద్దతుగా నిలిచిన వామపక్షపార్టీలు

కరేడు ఉద్యమం చలికి చలికి గాలివానగా మారుతోంది...కార్పొరేట్ల బలుపు కరేడు ఉద్యమం తరువాత వుతోంది...రైతుల అడుగులో అడుగేసి కదులుతున్నారు. నిన్నటి వరకు రైతులతో వెళ్లాల వద్దా అంటూ డోలాయమయంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని చూసి బరిలో దిగాల్సి వచ్చింది...తొలి నుంచి వామపక్షాలు కరేడు ఉద్యమానికి బాసటగా నిలుస్తున్నాయి. కరేడులో విశాల ప్రజా ఉద్యమం జరగాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు చెబుతున్నారు... ఇప్పుడు అన్ని కీయపార్టీలు, ప్రజా సంఘాలు ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తున్నాయి. పచ్చని పొలాలు...పాడి పంటలతో సిరులొలికించే ఓ వ్యవసాయ క్షేత్రం...ఈ ప్రాంతం. వేరుశనగ, బొప్పాయి, పసుపు,సపట, అరటి, మామిడి, చేమ గడ్డలు, ముంతమామిడి, సపోట, పంట పండుతూ పచ్చని పొలాలతో కళకళలాడుతుంది.. ఇలాంటి ఉద్యమానికి మద్దతు అధికార, ప్రతిపక్షపార్టీలు మద్దతు ప్రకటించాల్సి వచ్చింది. బుధవారం వైసిపి ప్రతినిధి బృందం కరేడులో పర్యటించింది. ఇప్పటికే ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మద్దతుగా ఉంటానని, అడపా, దడపా ప్రకటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుగా దీక్షలు చేసింది. రావూరు రైతులు మా భూములు ఇవ్వమని బోర్డులు పెట్టారు. ప్రభుత్వం ఈ పరిణామాలతో ఆలోచనలో పడినట్లు కనిపిస్తోంది.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కరేడు ఉద్యమం కొత్త పుంతలు తొక్కుతోంది... గత నెల 29 జాతీయ రహదారి దిగ్బంధన చేయడంతో బయట ప్రపంచానికి ఇక్కడ పరిస్థితి తెలిసింది. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలనే డిమాండ్ వచ్చింది. రైతులు చేసిన పోరాటానికి మద్దతుగా ఈనెల 2న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావుతోపాటు, పది వామపక్షపార్టీల రాష్ట్ర నాయకులు కరేడులో పర్యటించారు. ప్రజలతోనూ, రైతులతోనూ నేరుగా

- రైతులకు పెరుగుతోన్న మద్దతు
- తొలి నుంచి వామపక్షాలు బాసట
- వైసిపి రంగంలోకి దిగింది..
- టిడిపి ప్రకటనలకే పరిమితమా?

మాట్లాడారు. ఎర్రజెండా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకు ముందుకు బోడే రామచంద్రయాదవ్ మద్దతు ప్రకటించారు 4వ తేదీ జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అధికారులకు తమ నిరసన తెలిపారు. అప్పటికి వైసిపి ఎంఎల్సి మాధవరావు పాల్గొని రైతులకు అండగా ఉంటామని తూచాయి ప్రకటన చేశారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న వైసిపి వస్తుందా? రాదా? అనే అనుమానాలు రైతులకు ఏర్పడ్డాయి. వామపక్షాలు, కాంగ్రెస్, వైసిపి రైతులకు ఎక్కడ దగ్గర అవుతాయోనని భయంతో స్థానిక ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరులో తనను కలిసి రైతులకు మద్దతుగా ఉంటానని, సిఎంతో మాట్లాడుతానని చెప్పారు. ఒక దశలో రైతులకు మద్దతు ప్రకటించాల్సి వస్తే ప్రజాభిప్రాయ సేకరణకు ఎంఎల్ఎ వచ్చిన నిలబడాల్సింది. ఇటీవల ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా మత్స్యకార గ్రామాల్లో ఎంఎల్ఎ పర్యటించారు. అప్పుడు రైతులు నిలదీయడంతో మద్దతుగా ఉంటానని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కరేడులో పర్యటించారు. ఐలు జాతీయ నాయకులు నుంకర రాజేంద్ర ప్రసాద్‌తోపాటు బృందం రైతులను కలిసి న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు. ఇది రైతుల్లో మరింత ధైర్యం నింపింది. నెల్లూరు నగరంలో కాంగ్రెస్‌పార్టీ రెండు రోజులు కరేడు రైతులకు మద్దతు దీక్షలు చేసింది. మంగళవారం కరేడు రైతులు ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో కలిశారు. ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఉద్యమంలో భాగస్వామ్యులు అవుతామని చెప్పడంతో ఉద్యమానికి మరింత ఊతమిచ్చింది. బుధవారం ఆపార్టీ ప్రతినిధి బృందం ఎంఎల్సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్‌యాదవ్ కరేడులో పర్యటించి వైసిపి ఉద్యమానికి అనుకూలమని తేల్చిచెప్పింది. డ్వాక్రా, కవులు, కళాకారులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు ఐక్యవేదిక వరుసగా కరేడులో పర్యటించి ఉద్యమానికి మరింత ఊపు తెచ్చాయి. ప్రజలు, రైతులు ఉద్యమానికి తొలి నుంచి వామపక్షాలు, ప్రజా సంఘాలు ముందుండి పోరాటం చేస్తున్నాయి. ఇప్పుడు తప్పక, అధికార, ప్రతిపక్షపార్టీలు కరేడు ఉద్యమానికి మద్దతు ప్రకటించాల్సి వచ్చింది. . గిరిజన, దళితవాడలతోపాటు సుమారు 8400 ఎకరాలు తీసుకోడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో పట్టా భూమి 7023 ఎకరాలు ఉండగా, 1190 ఎకరాలు ప్రభుత్వ భూమి కావడం విశేషం. ఈ విషయంలోనే రైతులు రాజకీయాలకు అతీతంగా పెద్ద పోరాటమే చేస్తున్నారు. " మా ప్రాణాలు పోయినా...మా భూములు మీకు ఇవ్వం." అంటూ తెగేసి చెపుతు న్నారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో రావూరు రైతులు ముందుకొచ్చారు. మా భూములు ఇవ్వమని బోర్డులు పెట్టారు. ఇది ఇలానే జరిగితే రామాయపట్నం పోర్టు పరిధిలోని రైతులు భూపోరాటం తీవ్రంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి..

వైసిపి నాయకులు తాము భాగస్వామ్యులు అవుతామని చెబుతోన్న దృశ్యం

రైతులకు మద్దతు ప్రకటిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రభుత్వం సంకట స్థితి..!

కరేడు రైతు ఉద్యమాన్ని ఆషామాషీగా తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు ఆలోచనలో పడినట్లు కనిపిస్తోంది. భూములు తీసుకోడానికి ఉన్న రోడ్డెక్కి పోరాడం ఉంటారని భావించింది. ఈ ఉద్యమానికి రాష్ట్ర వ్యాపితంగా మద్దతు వస్తుండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితులు వచ్చాయి. ఈనెల 4న ప్రజాభిప్రాయ సేకరణ తరువాత, మరి రెండు సభలు ఏర్పాటు చేయాల్సి ఉంది. రైతుల నిరసన నేపథ్యంలో వీటి నిర్వహణకు ముందుకు రావడం లేదు. కూటమి ప్రభుత్వం కరేడు ఉద్యమాన్ని ఎలా ఆపాలో అర్థం కావడం లేదు. వైసిపి కూడా ఉద్యమానికి సిద్ధం కావడంతో ఆ ప్రాంత ప్రజలను ఎలా మచ్చిక చేసుకోవాలో తెలియడంలేదు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మద్దతు చెబుతున్నా ప్రభుత్వం నుంచి మాత్రం మద్దతు కనిపించడం లేదు. రైతులు ఖచ్చితంగా పనిచేస్తున్నారా ? వాస్తవంగా ఉద్యమానికి బాసటగా నిలుస్తున్నారా ? అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. పరిశ్రమ సీనియర్‌గా ఉన్న సమయంలో రైతుల సిఎం వద్దకు తీసుకెళ్లి ఈ నిర్ణయాన్ని రద్దు చేయించాల్సిన బాధ్యత ఎంఎల్ఎపైనే ఉంది. ఒక వేళ ప్రభుత్వం వెనక్కి వెళితే రానున్న రోజుల్లో భూసేకరణ సాధ్యం కాదనే అనుమానం ప్రభుత్వ వర్గ మవుతోంది.కరేడు ఉద్యమం ఏ రూపం దాల్చుతోందో సమయంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఏం జరుగుతుందో చూడాలి.

రైతులకు ఎరువులు సకాలంలో అందజేయాలి

ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న హరిబాబు

రైతులందరికీ సరిపడా ఎరువులు సకాలంలో అందజేయాలని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. గురువారం నెల్లూరులోని శేషారెడ్డి భవన్ లో జరిగిన సదస్సులో అనేక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత అధికంగా ఉందని రైతులు, కౌలు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 50 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ పంటలు సాగవుతుండగా కేంద్రం 10 లక్షల టన్నుల యూరియాను కేటాయించిందన్నారు.అందులోనూ ఇప్పటివరకు మూడు లక్షల టన్నుల యూరియా మాత్రమే రాష్ట్రానికి వచ్చిందన్నారు. యూరియా సరిపడా సప్లై లేకపోవడంతో బస్తాకు 100 రూపాయల నుంచి 150 రూపాయల వరకు అదనంగా పెట్టి కొనుగోలు చేయవలసి వస్తుందన్నారు. కావున ప్రభుత్వం రైతులకు సరిపడా ఎరువులను సకాలంలో సొసైటీల ద్వారా ఆర్ఎస్కెలా ద్వారా సరఫరా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కౌలు రైతులందరికీ సిసిఆర్ తో సంబంధం లేకుండా ఈ క్రాఫ్ ఆధారంగా అందజే యాలన్నారు. అన్నారు. వ్యవసాయంలో నూటికి 80 మంది కౌలు రైతులే వ్యవసాయం చేస్తు న్నారని, పంట పెట్టుబడులు సహాయం వీరందరికీ ఇవ్వాలన్నారు. సమావేశంలో చేసిన తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సదస్సులో సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకష్ణ సీనియర్ నాయకులు బి బలరాం , నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గురునాథం, జి గోపాల్ , టీవీ లక్ష్మణస్వామి, పి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలపై అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిన భారతదేశంలో ఆర్థికపరమైన మోసాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరముందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ సింగల్ సుబ్బయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్ బి ఐ అధికారులతో బ్యాంకు వినియోగదారుల అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్ ,ఆర్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడారు. ఎల్ డి ఎం మణి శేఖర్, ఆర్బిఐ ఏజీఎం బాల తేజ, యాక్సిస్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంగీత సింగ్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'బంగారు కుటుంబాలు' ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పి-4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర పి-4, స్వచ్ఛాంధ్ర, ఎంఎస్ఎంఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శయోజన మొదలైన అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్లోని శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జిల్లా స్థాయిఅధికారులు హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ వై ఓబులేసు నందన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

నెల్లూరు కార్పొరేషన్ :నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ పనుల కోసం వినియోగించే చెత్త సేకరణ మినీ వాహనాలు, ట్రాక్టర్లు, స్వీపింగ్ మిషన్లు, ఇతర భారీ వాహనాలను క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులలో ఉపయోగించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.పారిశుధ్య పనుల నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా 42 వ డివిజన్ కుక్కల గుంట ప్రాంతంలోని నగరపాలక సంస్థ వెహికల్ షెడ్డును కమిషనర్ తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని మండలం కోడూరు గ్రామ సచివాల యంలో గురువారం నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ మాదాల రూపేష్, డాక్టర్ ఎమ్మెస్ భాష వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : స్థానిక రాంజీ నగర్ లోని వైసిపి సిటీ కార్యాలయంలో ఎంఎల్సి, సిటీ వైసిపి ఇన్‌ఛార్జి పి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 45వ డివిజన్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దయ అనుచరులు టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వారికి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. 45వ డివిజన్ ఇంచార్జ్ నేతాజీ సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు దయ వారి యువత పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తకు 'బుర్రా' పరామర్శ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని కాకర్ల వారి పాలెం లో అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి కార్యకర్త పెయ్యాలా మాల్యాద్రిని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం పరామర్శించారు మాల్యాద్రి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అనుమూల లక్ష్మీనరసింహం ఎంపీటీసీ సభ్యులు చౌడబోయిన యానాది వైసిపి నాయకులు పెయ్యాలా రమేష్ యాదవ్ పెయ్యాలా హరిబాబు గంగిరెడ్డి ఉన్నారు.

విద్యార్థి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : కాకుపల్లి ప్రాంతంలో గల ఓ ఫార్మసీ కాలేజీ విద్యార్థి బుధవారం అనుమానాస్పద స్థి తిలో మృతిచెందాడు. ఆ విద్యార్థి పేరు శ్రీ కాంత్, సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన శ్రీకాంత్ డబి ఫార్మసీ చదువుతూనే స్థానికంగా వున్న ఓఆస్పత్రిలో పార్ట్ టైం జాబ్ చేస్తున్నాడు. అనుమానాస్పద స్థితి లో మరణించిన ఆ విద్యార్థిని ఆస్పత్రి యాజమాన్యం జిల్లా ప్రభుత్వాస్పత్రి తరలించడమే కాకుండా, తామే ఆ విద్యార్థి పేరంట్స్ అని నమ్మించి పోస్టుమార్టం నిర్వహించి బాడీని తర లించడం పలు సందేహాలకు తావిస్తోంది. ఈ నేపథ్యం లో స్నేహితులు ఆందోళన చేపట్టడంతో శ్రీకాంత్ మృతి అనుమానస్పదంగా మారింది. శ్రీకాంత్ ఆత్మహ త్యకు పాల్పడ్డాడా ? అనారోగ్యమా ? మరేవైన ఇతర కారణాలు వున్నాయా ? అనేవి పోలీసుల విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నాలుగో స్థానం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 లో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, జాతీయస్థాయిలో 37వ ర్యాంకు సాధించిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది (2023) జాతీయ స్థాయిలో 130వ ర్యాంకులో ఉన్న నెల్లూరు నగరం, ఈ ఏడాది అసాధారణ పురోగతిని నమోదు చేయడం గర్వంగా ఉందన్నారు.

శ్యామ్ మృతి బాధాకరం : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : బహుజనుల ఐక్యతను బలంగా కాంక్షించిన సూరపోగు. శ్యామ్ మరణం భాధాకరం అని వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆదిఆంధ్ర కాలనీలో శ్యామ్ నివాసంలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆయన వెంట షేక్ రఫీ, గణేశం గంగిరెడ్డి,ముప్పవరపు కిషోర్, ఎరమాల.నాగభూషణం,రేణమాల అయ్యన్న,ఉచ్చులూరి.రవీంద్ర, కానాల.ప్రసాదు,షేక్.బికారి,రేణమాల మహేశ్వరరావు, సూరపోగు రాజశేఖర్ ఉన్నారు.

కరేడులో భూసేకరణ ప్రకటనను రద్దు చేయాలి

రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి -ఉలవపాడు : కరేడులో బలవంతపు భూసేకరణ ప్రకటనను రద్దు చేయాలని రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం రైతు సంఘం నాయకులు కరేడులోని రామకృష్ణాపురం గిరిజన కాలనీ, ఉప్పర పాలెం, పోలేరమ్మ గుడి, కొత్త పల్లె పాలెం,టెంకాయచెట్ల పాలెం, భట్టి సోమయ్య పాలెం,అలగాయపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. వారు వెళ్లిన ప్రతి గ్రామంలో తాము ప్రాణాలైనా ఇస్తాం.. భూములు ఇచ్చేది లేదని రైతు నాయకులకు వివరించారు. రామకృష్ణాపురం గిరిజన కాలనీ ఉప్పర పాలెం, పోటేను గుంట, ఎస్సి, ఎస్టి కాలీవాసులు తమ ఇళ్లను , భూములు తీసుకుంటే తాము ఎలా బతకాలని రైతు సంఘం నాయకులు ఎదుట వాపోయారు. తమ ఇళ్లను, భూములను వదిలి వెళ్లేది లేదని రామకృష్ణా పురంలోని రామలక్ష్మమ్మ , లలిత, విజయ్ తెగేసి చెప్పారు. ఎలాంటి పోరాటానికైనా తాము సిద్ధమని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ కరేడు గ్రామంలో మూడు కార్లు పంటలు పండుతాయన్నారు. ఆకుకూరలు, కాయగూరలు పండ్ల తోటలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతమన్నారు. అలాంటి కరేడు గ్రామాన్ని, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం సరికాదన్నారు. ప్రజాభిప్రాయాన్ని మన్నించి జిఒ నెంబర్ నెంబర్ 43ని, జూన్ 22న విడుదల చేసిన నోటిఫికేషన్ వెనక్కి తీసు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపసాని రమేష్, రామకృష్ణాపురం నాయకులు, రమణమ్మ, ధనలక్ష్మి, దళిత, ఉప్పరపాలెం లక్ష్మయ్య, కరేడులో మిరియం శ్రీనివాసులు, బట్టి సోమయ్య పాలెంలో రాజు, లక్ష్మణరావు, రెడ్డయ్య పాల్గొన్నారు.

ప్రాణాలైనా ఇస్తాం.. భూములు ఇవ్వం..

తమ ప్రాణాలైనా ఇస్తాం.. భూములు ఇచ్చేది లేదని కరేడు ప్రాంతంలోని రామకృష్ణాపురం గ్రామస్తులు తేల్చి చెప్పారు. రైతు సంఘం జిలా కమిటీ తమ పర్యటనలో భాగంగా రామకృష్ణాపరం గిరిజన కాలనీలో సభ నిర్వహించారు. ఈ సభకు గిరిజన సంఘం నాయకురాలు పొన్నం రామలక్ష్మ మ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, నాయకులు గోపసాని రమేష్, జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. వారు మాట్లాడుతూ కరేడు గ్రామం పచ్చని పొలాలతో, సముద్రపు అలలతో, వేలాదిమంది కి, ఉపాధి కల్పించే కల్పతరువు లాంటి ప్రాంతమన్నారు. అలాంటి గ్రామాన్ని ఇండో సోల్ కంపెనీకి ధారా వత్తం చేసి ఎడారిగా మార్చి శ్మశానాన్ని తలపించే రీతిలో చేయడానికి రైతు సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

రైతులనుద్దేశించి మాట్లాడుతున్న చంద్ర రాజగోపాల్

పారిశుధ్య పనులు కాంట్రాక్టర్లకు అప్పగించొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 9వ డివిజన్ ప్రాంతంలో పారిశుధ్య పనులను కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ నగర పాలక సంస్థ పిలిచిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలోని స్వతంత్ర పార్కు నుంచి వి ఆర్ సి సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు ,సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. దళితులు గిరిజనులు బలహీన వర్గాలు గా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తక్షణమే విడనాడాలని డిమాండ్ చేశారు. తక్షణమే మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి విడనాడకపోతే రోజురోజుకీ ఆందోళన మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కె.పెంచల నరసయ్య, సిఐటియు నాయకులు అజీజ్,సుధాకర్,ఎం చిరంజీవి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు, సుజాతమ్మ,లోకేష్, అశోక్, మనోజ్,రమేష్, సునీల్, బాలు,ముని మోహన్ బాబు,కిరణ్,రాంబాబు, శ్రీనివాసులు, సుజాతమ్మ, కామాక్షమ్మ, వజ్రమ్మ, చంద్రమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : గడిచిన ఐదు రోజుల నుంచి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు జిఓ నెంబరు 36ను అనుసరించి వేతనాలు అందజేయాలి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోగా పారిశుధ్య పనులను ప్రయివేటు కాంట్రాక్టర్లకి అప్పగించే ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య పేర్కొన్నారు. ఈ మేరకు పత్రికలకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు : కుప్పం నియోజకవర్గ యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర అభివద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం మునిసిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను మరింత అభివద్ధి చేసేందుకు రూ. 22 కోట్లతో అభివద్ధి కార్యక్రమానికి గురువారం భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. టిడిపి కుటుంబ సభ్యులు, యువ క్రీడాకారులతో కలిసి పాల్గొన్నారు.

కరేడు రైతులకు అండా ఉంటాం..

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : కరేడు రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన తాను నిలబడతానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరేడు గ్రామ రైతులు అవాస్తవాలు నమ్మవద్దని బలవంతపు భూసేకరణ చేసే ప్రసక్తే లేదని తెలిపారు.కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిసిన తర్వాతనే తాను ఎన్నికలకు పోతానని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుసారెడ్డి కష్ణారెడ్డి ,దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం కోడూరు పంచాయతీలో గురువారం సుపరిపాలనలో టీడీపీ తొలి అడుగు కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ కన్వీనర్, ఎంపిటిసి కొణతం రఘబాబు మాట్లాడుతూ తెలు గుదేశం కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అభివద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు చేరు వైందని రఘుబాబు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల ను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. టీ డీపీ ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్ ఉన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

అధిక శబ్దం చేసే సైలెన్సర్లు అమర్చి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలన్న ఎస్పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అడిషనల్ ఎస్పి సిహెచ్ సౌజన్య సూచనల మేరకు నగర డిఎస్పి సింధుప్రియ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ద్విచక్రవాహనాలను తనిఖీ చేసి విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల అమర్చి ఉన్న 25 వాహనాల దారులపై చర్యలు తీసుకున్నారు.

లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర డిఎస్పి ఆధ్వర్యంలో నగరంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో లాడ్జీలను సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జిల యాజమాన్యం అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచనలు చేశారు.

అనధికార నిర్మాణాలను గుర్తించాలి

నెల్లూరు కార్పొరేషన్ : అనధికార నిర్మాణాలు, అనుమతులను అతిక్రమించి చేపట్టే అక్రమ కట్టడాలను గుర్తించి, సంబంధిత యజమానులపై ఛార్జ్ షీట్లు దాఖలు చేసి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, డిపిఓ రఘు నాథ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుకాణంలో తనిఖీ

తోటపల్లిగూడూరు మండలంలో మత్స్యశాఖ అధికారు లు గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీ లలో కోడూరు పంచాయతీ మహాలక్ష్మిపురం గ్రామంలో ని సహస్ర ఫీడ్ దుకాణ యజమాని అక్రమాలకు పాల్పడి నట్టు ఫిషరీస్ శాఖ అధికారులు గుర్తించారు.ఈ మేరకు సహస్ర ఫీడ్ దుకాణానికి 25 వేల రూపాయలు పెనాల్టీ విధించారు. కోడూరు తీర ప్రాంతంలోని షోర్ లైన్, శ్రీ పా ఆక్వా ఫ్రేమ్ కంపెనీలపై అధికారులు దాడులు చేశారు. ఈ దాడులలో జిల్లా ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ షేక్.చాం ద్ బాషా, తోటపల్లిగూడూరు ఎఫ్.డి.ఓ పూజిత, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణతి ఫ్లోరా తదిరుతలు

ప్రకాశం'లో డిప్లొమో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం తరగతులు గురువారం పూజా కార్యక్రమాల నడుమ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ చదలవాడ రవికుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ వరపర్ల హరి బాబు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "డిప్లొమా విద్యతో విద్యార్థులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో నైపుణ్యాలను కలిగి ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతారన్నారు. ఇంకా చదలవాడ రవికుమార్, వరపర్ల హరి బాబు మాట్లాడు తూమాట్లడారు. అకాడెమిక్ ఇన్‌ఛార్జ్ షేక్ నాగుల మీరావలి, ఏవో దాసరి కొండల రావు, విభాగాధిపతులైన కె. పావని, షేక్ సురియా, కె. సుబ్బా రెడ్డి, గద్దె సురేష్, కె. సింగయ్య, రాఘవ శర్మ, మీరా షరీఫ్ షేక్, మోహన రావు, మాలకొండ రాయుడుఉన్నారు.

షాపు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని ఓవీ రోడ్ లో నూతనంగా నిర్మించిన ఆల్ సలాం కార్ వీలర్ , ఫోమ్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు సయ్యద్ జాకీర్ ఆహ్వానం మేరకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, రూబీ ఉన్నారు.

నామమాత్రంగా తనిఖీలు

ప్రజాశక్తి-కందుకూరు : వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం పట్టణంలో పురుగుమందులు, ఎరువుల దుకాణాలను తనిఖీచేశారు. ఈ తనిఖీలు నామమాత్రంగానే జరిగాయి. మంత్రం గానే జరిగాయని తెలిసింది. విజిలెన్స్ అధికారులు హఠాత్తుగా తనిఖీలు చేస్తే పురుగుమందుల దుకాణాల్లోని అక్రమాలు బయటపడతాయి. నకిలీ మందులు పట్టుబడతాయి. కందుకూరు పట్టణంలో కొన్ని దుకాణాలలో ఏం45 తెగులు మందులు నకిలీవి అమ్మకాలను జరుపుతున్నారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. విజిలెన్స్ అధికారులు రాక ముందుగానే తెలియడంతో పురుగుమందుల దుకాణం దాడులు నకిలీ మందులను వేరే చోట్లకు తరలించారని తెలిసింది. సుమారు 32 లక్షల విలువైన పురుగుమందులు పట్టుకున్నామని అధికారులు ప్రకటించారు.

సూపర్ సిక్స్ పేరుతో బాబు నయ వంచన

గుడ్లూరు : సూపర్ సిక్స్ పేరుతో సిఎం చంద్రబాబు నాయుడు సూపర్ మోసం చేశారని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ విమర్శించారు. గుడ్లూరు లోని బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ రీకాలింగ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు

సైదాపురం సైదాపురం మండల చాగణంలోని ఫంక్షన్ హాల్ లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

వలేటివారిపాలెం :సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైసిపి ఇన్‌ఛార్జి బి మధుసూదన్ యాదవ్ విమర్శించారుం

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల, దుకాణాల్లో గురువారం కమిషనరేట్, విజిలెన్స్, వ్యవసాయ శాఖ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన బృందం కావలి మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ. లలిత ఆధ్వర్యంలో పట్టణంలోని నాగార్జున సీడ్స్, సిరి సీడ్స్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాణ్యత ప్రమాణాలైన అంశాలు, స్టాక్ వివరాల లభ్యత, స్టాకురిజిస్టర్లు, ఫారం లైసెన్స్ కాపీలు, ఫ్లెక్సీలు గా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలన్నారు. స్టాక్ వివరాలను స్టాక్ రిజిస్టర్ లో ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడిఏ సిహెచ్ రవికుమార్, సి.ఐ రాఘవరావు, ఒంగోల్ ఏ.డి.ఏ.డి.ఏ.ఓ .నెల్లూరు నరసాజి పాల్గొన్నారు.

దుకాణంలో పరిశీలిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో క్లీనర్ దుర్మరణం

ప్రజాశక్తి-కొవ్వూరు: కోవూరు మండలం చెన్నై జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు నుండి విజయవాడకు వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ కు చెందిన ఇంటర్సిటీ బస్సు, హోటల్ నెల్లూరు గ్రాండ్ సమీపంలో ముందు వెళ్తున్న లారీని ఓవర్టేక్ చేయబోయి, అతివేగంతో వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ఘటన తెల్లవారుజామున సుమారు ఐదు గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.ప్రమాదం సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తు వారికి ఎటువంటి గాయాలు కాలేదు. బస్సులో పనిచేస్తున్న క్లీనర్ నాని (30) బస్సు క్యాబిన్లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న కోవూరు పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కోవూరు ప్రభుత్వసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని, లారీని జాగ్రత్తలేకుండా ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించిన సందర్భంలోనే ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మీడియతో మాట్లాడుతూ "బస్సులో ఉన్న ప్రయాణికులకెవరికీ గాయాలు కాలేదన్నారు. మృతుడు నాని మాత్రమే ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అధిక వేగంతో ప్రయాణించడమే ఇలా ప్రాణాలు తీసే ప్రమాదాలకు దారి మళ్లిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేందుకు డ్రైవర్లు ఎల్లప్పుడూ జాగ్రత్తగా నడపాలని వారు సూచించారు.

నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి: ఉదయగిరి ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్ భాగస్వామి షేక్. హమీద్ హత్య కేసులో నిందితులు షేక్. గుంటుపల్లి మహమ్మద్ హనీఫ్, గుంటుపల్లి మహమ్మద్ ఉమర్ ఫరూక్ లను ఉదయగిరి పోలీసులు, దుత్తలూరు మండలం వెంకటంపేట గ్రామం, హుస్సేని బి.ఈ.డి. కాలేజీ వద్ద గురువారం ఉదయం 11.15 గంటలకు అరెస్ట్ చేసినట్లు కావలి డి.ఎస్.పి. శ్రీధర్ తెలిపారు. కావలి.డి.ఎస్.పి కార్యాలయంలో ఆయన విలేకరులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మృతుడు కొండా పురం మండలం, గరిమెనపెంట పంచాయతీ, వెంకట రంగాపురం గ్రామస్థుడు షేక్. హమీద్ కు, నిందితులకు ఉదయగిరి గ్రామంలోని ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్ లో భాగస్వామ్యం ఉందన్నారు. ఆ హాల్ భాగస్వామ్యం తాలుకు ఆర్థిక లావా దేవీ ల విషయంలో2 సంవత్సరాలుగా వారి మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. ఈ విషయమై హనీఫ్ నెల్లూరు కోర్టులో దావాలు వేసిన సివిల్ కేసు నడుస్తుందన్నారు. ఈ నెల 11 వ తేదీ సాయంత్రం మృతుడు తన బావ మరిది, మరికొందరితో కలిసి, ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్ కు తలుపులు వేసి లాక్ చేసాడు. ఈ పనిని సి. సి. కెమెరా ద్వారా గుర్తించి, నిందితులు కత్తి, ఐరన్ రాడ్ లతో వచ్చి, విచక్షణ రహితంగా కొట్టి చంపారని మృతుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉదయగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్.పి ఆదేశాలమేరకు, కావలి డి.ఎస్.పి. స్వీయ పర్యవేక్షణలో ఉదయగిరి సి. ఐ.ఎస్.వెంకట్రావు, ఎస్. ఐ.లు శ్రీను, ఇంద్రసేనారెడ్డి, మరియు సిబ్బంది వారికి వచ్చిన సమాచారం మేరకు నిందితులను అరెస్ట్ చేశారని డి.ఎస్.పి. తెలిపారు. ఈ కేసును ఇంత త్వరగా పరిశోధించి, నిందితులను అరెస్ట్ చేసిన ఉదయగిరి పోలీస్ ను డి.ఎస్.పి. శ్రీధర్ అభినందించారు.

పాత పెన్షన్ అమలు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: సి.పి.ఎస్ అమలు తేదీ 01.09. 2004 తేదీకి ముందే విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియామకం పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు 57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సరైన విధానం కాదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) నెల్లూరు జిల్లా అధ్యక్షుడు రాజగోపాలా చార్యులు, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు ఈ సందర్భంగా ప్రతికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 57 ఉత్తర్వు ప్రకారం ఈ రాష్ట్రంలో ముగ్గురు ఐ.ఎ.ఎస్ అధికారుల కమిటీ ఏర్పాటు చేసి, మిగతా రాష్ట్రాల్లో మాదిరిగా గత ప్రభుత్వం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని తెలిపి కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి కూడా పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికి అదే దాటవేత ధోరణి ప్రదర్శించడం శోచనీయమన్నారు. పాత పెన్షన్ విధానం అమలు కోసం ఈనెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో (నెల్లూరు కలెక్టరేట్)నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నిరసన తెలియజేయాలని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి: ప్రకృతి వ్యవసాయం పై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి మూడు రోజులు శిక్షణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయి ఐదు మండలాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి స్థానిక స్త్రీ శక్తి భవన్ లో శిక్షణ కార్యక్రమం ను సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడురోజుల శిక్షణ కార్యక్రమంలో రీజనల్ టెక్నికల్ అధికారి సిహెచ్. రవిచంద్ర ప్రసాద్ వ్యవసాయ అధికారులు రాంమోహన్, విజయకుమార్, మదన్, సునీల్ పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎమ్.ఎన్.ఎఫ్ ప్రాజెక్ట్ లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో పాటు ఆర్ ఎస్ కె సిబ్బంది సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడం దానికి కావలసిన అన్ని రకాల శిక్షణ ఇవ్వనున్నట్లు ఈ వి సి, ఎఫ్ఎస్, ఆర్ టి ఐ స్టెన్స్ బిహైండ్ నాచురల్ ఫార్మింగ్ వీడియోను వివరించడం జరిగిందని టి. విజయకుమార్ వివరించారు. కార్యక్రమంలో ఎ సి టి వో శ్రీ టి రాంమోహన్, డి ఎ ఎం టి సురేష్, ఎల్- 1 రోషిణికిశోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ కోసం ధర్నా

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయతీ కుర్రపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కొండ రమణయ్య గ్రామ రైతులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు సజ్జ పంటను వేసుకొని ఉన్నారని ఇటీవల కురిసిన అకాల వర్షాలతో విద్యుత్ ట్రాన్స్ఫారం మరమ్మతులు గురైందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు విద్యుత్ ట్రాన్స్ఫారం బిగించలేదని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పెట్టుబడులతో పండించుకున్న పంట చేతికి రాగా విద్యుత్ సరఫరా లేక తగినంత నీరు అందక పంట ఎండిపోతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పందిళ్ళ వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డిఇ సిహెచ్. మణికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన జరుగుతున్న మండల అభివృద్ధి కార్యాలయ ఫ్లైట్ రాడ్ బిల్డింగ్ పనులను ఎంపీడీఓ గొట్టిపాటి తిరుపతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇ మణికుమార్ మాట్లాడుతూ ఎంపీపీ మూలె పద్మజా విన్ వర్ రెడ్డి ఆదేశాలు మేరకు పనుల్లో నాణ్యత ప్రమాణాలతో పాటు నిర్దిష్టమైన ప్రణాళికలతో పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆదేశించినట్లు తెలిపారు. త్వరితగతిన జరిగే పనులను వేగవంతం చేసి సోమవారం ఫ్లైట్ వేసేలా సిద్ధం చేయాలని ప్రతిరోజు పనులు పర్యవేక్షించి పనులు వేగవంతం అయ్యేందుకు తగిన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాసరాజు, బిట్ 3 ఏఈ పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా కావలిలో గురువారం సిఐటియు అనుబంధ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాల యం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.మోహన్ రావు పాల్గొని మాట్లాడారు. మీ సమ్మెకు సిపిఎం మద్దతు తెలియజేస్తుందన్నారు. కార్మికుల న్యాయమైన కోర్కెల ను ప్రభుత్వం దృష్టికి పలుదఫాలు తీసుకుపోయినప్పటికీ ప్రభుత్వం దాటవేత ధోరణితో కాలయాపన చేస్తుందన్నారు.కార్మికులన్యాయ మైన కోరికలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు, ఇంజనీ రింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగి ంచేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్మికులు ప్రైవేటు ఏజెన్సీలు వద్దని, గతంలో పోరాడినందువల్ల గత ప్రభుత్వం కార్మికులను అప్కాస్ లో నియమించిం దన్నారు. అప్పటి నుండి కార్మికులకు కొంత వెసులు బాటు వచ్చిందని, ఇప్పుడుమరల రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను కాంట్రాక్టర్లకు అప్పగించాలని చూడడం చాలా దుర్మార్గం అన్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేసేందుకు పని భారం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుం దన్నారు. కార్మికులను పర్మినెంట్ చేసి వారికి వెసులబాటు కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి విధానాలను తీసుకురావడం మంచిది కాదన్నారు. ఎవరు చేయలేని పనులు కార్మికులు చేస్తుంటే కనీస వేత నాలు కూడా అమలు చేయకుం డా డైలీ కార్మికుల పేరుతో తక్కువ జీతాలు ఇచ్చి కొంతమంది చేత ఎక్కువ పనులు చేయిస్తు న్నారన్నారు. ఇది ఎక్కడి న్యాయమని, ఇంజనీరింగ్ కార్మికులకు కూడా జీవో నెంబర్ 36 ప్రకారంవేతనాలు ఇవ్వా లన్నారు. చట్టబద్ధమైన సెలవులు ఇవ్వాలని కాంటాక్ట్ పద్ధతిని ప్రభుత్వం ఉపసం హరించు కోవాలని, 29,000 వేతనం ఇవ్వాలని, సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా కార్మికుల సమస్యలు ఇంజనీ రింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై. కృష్ణమోహన్, జి.మధుసూదనరావు, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేషు జి.శీనయ్య మహిళా నాయకులు పరుసు చిన్నమ్మ, పల్లె పాటి అనిత, అలేఖ్య, రాజేశ్వరి, నారాయ ణమ్మ, శైలమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్లో పనిచేసే ఇంజినీరింగ్ కార్మికులకు జీతాలు వెంటనే పెంచాలని, సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్ర సాద్ అన్నారు. గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు మద్దతుగా నేటి అర్ధరాత్రి నుండి పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి దిగారు. వారికి మద్దతుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వారి సమ్మె శిబిరానికి వెళ్ళి వారికి మద్దతుగా శిబిరంలో కూర్చుని వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వారికి మద్దతుగా కలిసి పోరా డుతామన్నారు. ఈ సందర్భంగా జీవి శివప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికుల తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉదయం 5:30 నిమిషాల నుండి సమ్మెలో కి వెళ్లారు ప్రధానంగా ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, వయో పరిమితి 62 సంవత్సరాల పెంచాలని, వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్లతో మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద శిబిరం ఏర్పాటు చేసి సమ్మెలోకి దిగడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కొండమూరి హజరత్తయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర, చిన్న బాబు, రిజ్వాన్, గురవయ్య, రీజనల్ అధ్యక్షుడు కొండమూరు హజరత్తయ్య, డివిజనల్ నాయకులు ఎస్.కె మస్తాన్, వేణు, కే ప్రసాద్, హరిబాబు , శివ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు దీక్షా శిబిరంలో కూర్చొన్న నాయకులు, కార్మికులు

రాజయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రాజయ్య చేసిన సేవలు మరువ లేనివని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు అన్నారు. మండలంలోని జొన్నవాడ గ్రామంలో గురువారం జరిగిన పాశం రాజయ్య సంతాపం సమావేశం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ జొన్నవాడలో ఆటో యూనియన్ నిర్వహణలో ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆటో కార్మికులకు పనిలో ఎటువంటి సమస్యలు వచ్చినా నేనున్నాను అని ముందుకు వచ్చి సమస్య పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన లేని లోటూ తీర్చలేనిది. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేస్తున్న పనిని పూర్తి చేయడమే ఆయనకి ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాధయ్య, రమేష్, సునీల్, శివ, బాషా, సిపిఎం నాయకులు మద్ది శెట్టి సురేష్, తంబి రమణయ్య, వెంకటర మణయ్య, శ్రీనివాసులు లు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న నాయకులు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు మండలం నిరుద్యోగ యువతీ, యువకుల కోసం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ భారత ప్రభుత్వం రక్షణ శాఖ సలహాదారులు జి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారిచే మెగా జాబ్ మేళా ఆగస్టు 1,2 తేదీలలో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.మండలంలోని నిరుద్యోగ యువతి 10, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, ఇంజనీరింగ్ ఉత్తీర్ణత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అందరూ పెద్ద సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో 50 ప్రముఖ ఐటీ మెకానికల్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కె.అనిల్ కుమార్, ఎంపిడిఒ పి ప్రసన్నకుమారి సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, డిఆర్ డి ఒ మాజీ చైర్మన్ జి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఆగస్టు 1,2తేదీల్లో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పేదలను ధనవంతులను చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-కావలి: పేదలను ధనవంతులను చేయడ మే ప్రభుత్వ ధ్యేయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి పట్టణం కచ్చేరిమిట్ట లోని మీకోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలోని "బ్లెస్డ్ హోమ్" మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. చిన్నారులు ప్రదర్శిం చిన నాటకం ఎమ్మెల్యేను ఆకట్టు కుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ పేద ప్రజలకు ఎంతగా నోసహాయసహకారాలుఅందిస్తుం దని కొనియాడారు. కావలి నియో జకవర్గంలోని 9700 మంది పేదల ను ఆర్థికంగా బాగా స్థిరపడిన పలువురు దత్తత తీసుకొని వారికి సహకారం అందిస్తూ బంగారు కుటుంబాలుగా మార్చే బృహత్తర కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పేదలకు తన సంస్థ ద్వారా పలు విధాలుగా సహాయం అందజేస్తున్న సంస్థ వ్యవస్థాపకఅధ్యక్షుడురాయపాటి దిలీప్ కుమార్ ను ఈ సందర్భంగా అభినందించారు. సంస్థ ఆధ్వర్యం లో ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, పోట్లూరి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ కృష్ణారెడ్డి

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి: యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం హర్షణీయం అని ఆర్‌టిఒ వై సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.గురు వారంరుద్రకోట గ్రామంలో కీర్తిశేషులు దేవళ్ళ రమణయ్య జ్ఞాపకార్థం బుల్లెట్ బాయ్స్ యూత్ రక్తదాన శిబిరం నిర్వహించారు. కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఆర్టీవో వై సుధాకర్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, వివిధ ఆపరేషన్లు, ప్రసవాలసమయం లో సరైన గ్రూప్ రక్తం రక్త కేంద్రాలలో సిద్ధంగా ఉంటే,సకాలం లో రక్తం ఎక్కించి ప్రాణాలు కాపా డవచ్చని అన్నారు. అందువలన రక్తకేంద్రాలు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలంటే యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని వివరించారు. అనంతరం ఆర్టీవో వై సుధాకర్ రెడ్డితో పాటు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు ఆర్ సుందర్ రావు,లక్ష్మిబాయిరక్తదాత లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రజాక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కావలి: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి పట్టణం ముసునూరులోని 15, 16 వార్డుల లోని 121వ బూత్ లో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను పై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతం గా ఉన్నారని, సత్వరంసమస్యలు పరిష్కారంఅవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో,మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమ ని, ప్రజల ప్రభుత్వం అనిఅన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిట్ -1 సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో బూత్ లెవల్ అధికారుల శిక్షణ కార్యక్రమం ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ఎలక్టోరల్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లాలో 123- ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ కార్యక్రమంలో 323 మంది బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్ రామ్మోహన్, ట్రైనర్లు షేక్ సలీం బాషా, ఎన్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొగాకు వేలం కేంద్రంలో సందర్శన

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలం డిసి పల్లి పొగాకువేలం కేంద్రాన్నిపొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ గురువారం సందర్శించి, పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. వేలం కేంద్రలో పొగాకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ అన్ని పొగాకు గ్రేడ్లను మంచి ధరలకు కొనుగోలు చేయాలన్నారు. అనంతరం రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రైతు సంఘం నాయకులు రైతులు మాట్లాడుతూ, అధిక పొగాకు పంటకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అనుమతి ఇవ్వాలని,ఎరువులు సరైన సమయంలో అందజేసి,పొగాకు పంటకు ఇన్సూరెన్స్ వచ్చేలా చేయాలని ఆమెను కోరారు. వీలైనంత త్వరగా అధికంగా పండించిన పొగాకు అమ్మకాలకు సంబంధించి అనుమతి వస్తుందని. అన్ని వేలం కేంద్రాల రైతులతో, నాయకులతో మాట్లాడి ఎరువుల సరఫరాకు సంబంధించి సరైన నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. రైతులు 2025-26 పంట కాలానికి సంబంధించి పొగాకు బోర్డు నిర్ణయించిన పరిమాణం మేరకే పొగాకు పంట పండించాలని,అధిక ధరలకు బ్యారన్ కౌలు భూమిని కౌలుకు తీసుకోవద్దని వీలైనంత వరకు రైతులు ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో అక్షన్స్ మేనేజర్ కె.వి.రామాంజనేయులు, ఒంగోలు రీజనల్ మేనేజర్, ఎస్.రామారావు, పొగాకు బోర్డు వేలం నిర్వహణా ధికారి జి.రాజశేఖర్, పొగాకు బోర్డు సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు రైతు సంఘం నాయకులు గాలి నరసప్పనాయుడు, ఆరికట్ల జనార్ధన్ నాయుడు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

కార్యకర్తలకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-బిట్రగుంట: తెలుగుదేశం పార్టీలో పని చస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండదండల ఎప్పుడు ఉంటాయని ముంగుమూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యన్న బత్తిన వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండలం ముంగమూరు గ్రామం అరుంధతీయవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేజర్ల మల్లికార్జున ఏప్రిల్ 19వ తారీఖున రాత్రి గౌరవరం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మతి చెందగా వారికి పార్టీ సభ్యత్వ నమోదు ఉన్నందున తెలుగుదేశం పార్టీ ఐదు లక్షల రూపాయలను ఆయన సతీమణి పరుసు ప్రియాంక అకౌంట్లో ఇన్సూరెన్స్ డబ్బులను జమ చేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఆదుకోవడంలో నారా చంద్రబాబు నాయుడు ముందుంటారని, తెలిపారు.

ప్రతి రైతుకూ మేలు చేశాం

ప్రజాశక్తి-బిట్రగుంట: వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రైతుకూ మేలు చేశామని బోగోలు మండలం వైసిపి కన్వీనర్ రఘు పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసీపీ ప చేసిన ఆరోపణలకు దీటుగా గురువారం బోగోలు మండల వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో అధ్యక్షుడు మద్ది బోయిన వీర రఘు, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీను, నాగులవరం సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏ,కే ,సుందర్ రాజ్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ విఫలమైందన్నారు. రైతులు యూరియాని కొనే పరిస్థితిలో లేరన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు యూరియాని అందించామని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయి వినోద్ యాదవ్, అంకుల్ అయ్యా, తోటపల్లి సాగర్, వేణు, వరుణ్, పాపయ్య, ప్రసాద్, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



కాలువలో చెత్త తొలగింపు

ప్రజాశక్తి-బిట్రగుంట: ఎస్‌విపిఎం కాలువలో పేరుకు పోయిన చెత్తను మాజీ సోమశిల ప్రాజెక్టు డైరెక్టర్, కావలి కాలువ 1 చైర్మన్ కండ్ల గుంట మధుబాబు నాయుడు గురువారం దగ్గరుండి తొలగించి అక్కడ రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఛానల్ 1,2 ద్వారా నీటిని అధికారులు విడుదల చేశారన్నారు.కార్యక్రమంలో ఎస్ వి పి ఎం 1,2 ఛానల్ ఎఈలు మాధవ రావు, వెంకటేష్ , నాగార్జున, కొండ బిట్రగుంట రైతులు పాల్గొన్నారు

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-దుత్తలూరు మండలంలోని సోమల రెగడ గ్రామం ఎస్‌సి కాలనీ ఎం. పి. పి. స్కూల్లో నిర్వహించిన జాతీయ డెంగీ నివారణ అవగాహన సదస్సు కార్యక్రమం డాక్టర్ వనజ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు కు దోమకాటు వలన అనేక రకాల వ్యాధులు వస్తాయన్నారు..

సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అధ్యక్షతన డీఎస్‌ఓ ఎన్ విజయకుమార్ నియోజకవర్గంలోని తహశీల్దార్లు, డిటిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్యంగా పౌరసరఫరా వినియోగదారుల సమస్యల పైన మాట్లాడుతూ సివిల్ సప్లై ద్వారా సక్రమంగా లబ్ధిదారులకు సరుకులు అందేలాగా చూడాలన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.O.P. 387/2025

In the matter of estate of Minors Veerabadra Ruthwik Reddy, S/o. Late Mallikarjun Reddy and Veerabadra Jaya Sahasra Reddy, D/o. Late V. Mallikarjun Reddy, Aged 14 and 11 Years, being Minors Rep. By Their Mother and Guardian Veerabadra Sravani.

Veerabadra Sravani ..... Petitioner
Vs
NIL ..... Respondent

జనరల్ నోటీసు

పై తెలిపిన పిటీషనర్ తన మైనర్ కుమారుడు మరియు కుమార్తె అయిన వీరబద్ర రుత్విక్ రెడ్డి మరియు వీరబద్ర జయసహస్రా రెడ్డి ల యొక్క దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిలోని వారి సమిష్టి 1/9 భాగం ఆస్థిని విక్రయించుటకు గాను కోర్టు వారి అనుమతి కోరుతూ పై వారి కోర్టులో పై నెంబరు పిటీషన్‌ను దాఖలా చేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు పిటీషన్ జనరల్ నోటీసుక గాను తేది **29-07-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున ఎవరికయిననూ సదరు విషయం పై ఏ విధమైన ఆక్షేపణలు ఉన్న యెడల పై వారి కోర్టులో ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ నెల్లూరు మునిసిపల్ కార్పోరేషన్ పరిమితులు నెల్లూరు నగరం భూమి సర్వే నెం. 1246, 1247, 1248, 1249 ఇళ్ళ ప్లాట్లు నెల్లూరు బిట్-2, ప్రాంతంలోని, బలిజపాళెం గ్రామ పంచాయితీ యొక్క తేది 15-2-1965 నాటి తీర్మానం నెం.11 కింద లే-అవుట్ ఆమోదించబడింది. మరియు కొండాయపాలెం ప్రాంతంలోని 10,11,12,13,14,15 భాగంలోని భూమిని తేది 15-04.-1972 నాటి తీర్మానం నెం.5 కింద ఆమోదించబడిన లే-అవుట్‌లో ఉంచబడినది. ద్వారకా నగర్ పేరు కింద ఉమ్మడి లే-అవుట్, కొండాయపాళెంలోని సర్వే నెం.7 లో ప్లాట్ నెం. 320 లో 33 అంకణాల 24 అడుగులు లేదా 266.66 చదరపు గజాలు. తూర్పు : ప్లాట్ నెం. 321, దక్షిణం: లే-అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 319, ఉత్తరం : ప్లాట్ నెం. 272, యీ హద్దులలోని 33 అంకణముల 24 అడుగులు లేదా 266.66 చదరపు గజాలు యావత్తు యీజ్‌మెంట్ హక్కులతోటి.

యస్. శ్రీనివాసమూర్తి, B.A., B.L.,
పిటీషనర్ తపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The I[st] Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 206 / 2025

M/s. Canara Bank, (e-Syndicate Bank) Rep.by its **Chief Manager,** Main Branch, Brindavanam, Nellore City, SPSR Nellore District. - Plaintiff
Vs
1. Mekala Dinesh Kumar
2. Suma Jyothi - Defendants

Notice

D1. **Mekala Dinesh Kumar,** S/o **Narasimha Rao,** D.No.28/709/6, Maruthi Nagar, Mypadugat, Nellore, Nellore City, SPSR Nellore District.
D2. **Sumajyothi, S/o Subramanyam,** D.No: NBT Colony, Dycoss Road, Nellore, Nellore City, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టు లో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే21-07-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.చందన, B.Com., B.L.,
యం.ఉపేంద్ర, B.A., B.L.,
వాది తరపు న్యాయవాదులు, నెల్లూరు.

In The Court of The I[st] Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 368 / 2022

M/s. Canara Bank, Trunk Road Branch, Nellore. Rep.by its **Chief Manager.** - Plaintiff
Vs
M/s. Sri Vengamamba Provisions, Rep.by its Proprietor **Cheedella Prasad** - Defendant

Notice to Defendant

M/s. Sri Vengamamba Provisions,
Rep.by its Proprietor **Cheedella Prasad,**
S/o **Cheedella Rosaiah,**
D.No.15/7/199, CRP Donka,
Balaji Nagar, Nellore-2.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-07-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.